పంటలు ఎండుతున్నాయని అన్నదాతల ఆందోళన

ట్యాంకర్లతో నీళ్లు పడుతున్న దృశ్యం

చిన్నశంకరంపేట, మార్చి 18,ప్రభాతవార్త: మండలంలో సాగు నీరు లేక పంటలు ఎండిపోతుండటంతో రైతులు ఆగమాగం అవుతున్నారు. ప్రత్యామ్నాయం వైపు పరుగులు పెడుతున్నారు. వేలాదిరుపాయలు వెచ్చించి ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించి పొలాలకు పడుతున్నారు. చిన్నశంకరంపేట పట్టణానికి చెందిన నిద్రబోయిన బాగులు తనకున్న నాలుగ ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. బోర్లు ఉన్నా వాటిని నీళ్లు అందక పొలం ఎండిపోతుండటంతో ఆందోళన చెందిన రైతు బాగులు ట్యాంకర్ల ద్వారా నీటిని తెచ్చి పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నాడు. పంటను కాపడుకునేందుకు పడరాని పాట్లు పడాల్సి వస్తుందని, పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు బాగులు కోరుతున్నాడు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

ఇంగ్లీష్ ల్యాబ్‌ను ప్రారంభించిన జిల్లా విద్యాధికారి

గజ్వేల్ టౌన్, మార్చి 18 (ప్రభాతవార్త):
గజ్వేల్ మండలం బూర్గుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ గజ్వేల్ స్నేహ మరియు టివైఆర్ ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఇంగ్లీష్ ల్యాబ్ మరియు లైబ్రరీని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగబోయే వార్షిక పరీక్షలను ఎలాంటి ఒత్తిడి లేకుండా రాయాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. అదేవిధంగా జీవితంలో ఒక మంచి లక్ష్యం పెట్టుకొని దానిని సాధించుటకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, రఫీక్, అర్జున్, కవిత, ప్రసన్నలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాపిరెడ్డి, ఉపాధ్యాయులు పోచయ్య, స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

బ్యాంకర్లు, అధికారులు ప్రభుత్వ పథకాల అమలులో 100 శాతం లక్ష్యాలను సాధించాలి

సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
బ్యాంకర్లు వివిధ సెక్టార్లలో ఇచ్చిన లక్ష్యాలను మెరుగు పరుచుకునేలా కృషి చేయాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం బ్యాంకర్లు, వివిధశాఖల అధికారులతో నిర్వహించిన త్రైమాసిక డిసిసి, డిఎల్ఆర్‌సి సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు, కార్యక్రమాల అమలులో బ్యాంకర్లు అధికారులు సమిష్టిగా కృషిచేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రయారిటి, నాన్ ప్రయారిటి సెక్టార్‌లో జిల్లాలో టార్గెట్‌ను త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మంజూరైన రుణాల వివరాలు ఆన్‌లైన్ నమోదు ఆలస్యం కాకుండా చూడాలన్నారు. డైరీన, మెకనైజేషన్ పైనే ఎక్కువగా ఉన్నందున ఇతర రంగాలైన పౌల్ట్రీ,గొర్రెల పెంపకం మొదలైన వాటిపై దృష్టి సారించాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన, మత్స్యశాఖలు, పిఎం విశ్వకర్మ రుణాల మంజూరులో బ్యాంకర్లు అవసరానికి అనుగుణంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం నాబార్ జారీ చేసిన పొటెన్షియల్ లింకేజీ 2025-26ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూబిఐ ఆర్ఎం వికాస్, ఎల్డియం హరిబాబు, నాబార్డు డిడిఎం నిఖిల్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్‌పై 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:
ఎల్ఆర్ఎస్ పై 25 శాతం తగ్గింపు రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం వార్డు ఆఫీసర్లు, అర్‌పిలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌పై 25 శాతం తగ్గింపు రాయితీ ప్రకటించిందన్నారు. 2020 లో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాటు యజమానులు ఈనెల 31లోపు 25 శాతం రాయితీ సద్వినియోగం చేసుకొని పూర్తి ఫీజు చెల్లించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్ మాట్లాడుతూ అనధికార లే అవుట్లు,ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకై ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల కోసం కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 25 శాతం రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ఏదైనా సందేహాలు ఉంటే హెల్ప్ లైన్ నంబరు 9505507248ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో సీపీఓ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనృసింహుని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

మంత్రి కొండా సురేఖకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

వర్గల్, మార్చి 18 (ప్రభాతవార్త): మండలంలోని నాచగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో జరగనున్న నవాహ్నిక బ్రహ్మోత్స వాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిలకు అందజేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పి.విశ్వనాథశర్మ తెలిపారు. ఈ సందర్భంగా వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు జ్ఞాపికను అందజేసి అర్చకులు వేద ఆశీర్వచనంతో ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, నాచగిరి ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో వేగంగా జరుగుతున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియ

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 18, ప్రభాతవార్త :
మెదక్ జిల్లా వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. మంగళవారం నాడు రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 22వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించడానికి సిద్ధంగాఉన్నాయని, హౌస్ ఓనర్స్‌కి మెసేజ్‌ద్వారా తెలియజేయడం జరుగుతుందని, దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీనిస్తూ, వెంటవెంటనే భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్‌లు జారీ చేయడం జరుగుతుందన్నారు. ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. మిగిలిన దరఖాస్తుదారులు కూడా నిర్ణీత గడువులోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్దిపొందాలన్నారు. ఎల్ఆర్ఎస్ అమలులో పలు వెసులు బాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కొసం సంబంధించి ఏదేని సలహాలు కొరకు మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని,దరఖాస్తుదారులందరికి ఫోన్ కాల్ చేసి రాయితీని వినియోగించుకునేలా మున్సిపల్ సిబ్బంది ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దేవేందర్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

సమృద్ధిగా తాగునీటి సరఫరాకు పటిష్ట చర్యలు

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 18, ప్రభాతవార్త :
వేసవి కాలం దృష్ట్యా సమృద్ధిగా తాగునీటి సరఫరాకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ తెలిపారు. మంగళవారం రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో కలెక్టర్ విస్తృత పర్యటన చేసి తాగునీటి పరఫరాపై స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ వేసవిలో మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి అవసరాలు, ప్రస్తుతం జలాశయంలో అందుబాటులో ఉన్న నీతి లభ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామమునకు అవసరమైన మేర సమృద్ధిగా త్రాగునీటి సరఫరా చేయాలని తెలిపారు. మున్సిపాలిటీలో పరిధిలో వరిపంటను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2 లక్షల ఎకరాలు వరి సాగు చేయడం జరిగిందని, ఇరిగేషన్ ద్వారా రైతులు వేసిన వరి పంట సమృద్ధిగా సాగునీరు అందిన దని, జిల్లాలో ఎక్కడా కూడా సాగునీరు కొరతతో పంటలు ఎండిపోవడం జరగలేదని తెలిపారు. మండల వ్యవసాయ అధికారుల ద్వారా రైతుల పండించిన పంటలపై ఎప్పటికప్పుడు తగిన సలహాలు సూచనలు అందిస్తూ రక్షణ చర్యలు చేపడుతున్నారని చెప్పారు.

సాగునీరు సరఫరా విష యంలో వరిపైరు ఏ స్థితిలో ఉంది, సాగునీటి లభ్యత ఏమేరకు అందుబాటులో ఉంది, వరిపంట దిగుబడులు చేతికి వచ్చేందుకు ఇంకా ఎంత సమ యం పడుతుంది, గతేడాది యాసంగిలో పంటల పరిస్థితి ఎలా ఉండింది, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు తదితర అన్ని అంశాలను క్షేత్రస్థాయిలో వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ దేవేందర్, సంబంధిత మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రామాయంపేటలో పంటపొలాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

నిమ్జ్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

సంగారెడ్డిజిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మున్సిపాలిటీ, మార్చి 18 ప్రభాతవార్త:
జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ ఏర్పాటు కోసం అవసరమైన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో నిమ్జ్ ప్రత్యేక అధికారి రాజు, జహీరాబాద్ ఆర్డీవో, తహసీల్దార్‌తో కలెక్టర్ నిమ్జ్ భూసేకరణపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిమ్జ్ ఏర్పాటుతో మారు మూల ప్రాంతాలైన జహీరాబాద్ నియోజకవర్గాల రూపురేఖలు మారిపోతాయి అన్నారు.నిమ్జ్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం నిమ్జ్ ఏర్పాటుకు భూములు ఇచ్చిన వారికి నష్టపరిహారం అందించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై ఆయా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించి భూ సేకరణ ప్రక్రియ వేగవంతం అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకు ఆయా మండలాలలో గ్రామాల వారీగా చేసిన భూసేకరణ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఎంత సేకరణ చేయాల్సి ఉంది అన్న వివరాలను కలెక్టర్ ఆయా మండలాల రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని గ్రామాలలో ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు వేగవంతంగా చేసి నిమ్జ్ ప్రాజెక్టు సకాలంలో ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.కార్యక్రమంలో జహీరాబాద్ ఆర్డిఓ రామ్ రెడ్డి, తహసిల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

మాట్లాడుతున్న మల్లన్నసాగర్ బాధితులు

మా సమస్యలు పరిష్కరించండి

-కెసిఆర్‌కు మల్లన్నసాగర్ బాధితుల లేఖ

గజ్వేల్ టౌన్, మార్చి 18 (ప్రభాతవార్త): మల్లన్నసాగర్ ముంపు గ్రామాల నిర్వాసితులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఒక లేఖను విడుదల చేశారు. మంగళవారం తొగుట మండలం వేములఘాట్, ఏటిగడ్డ కిష్టాపూర్, పల్లెపహాడ్, లక్ష్మాపూర్, రాంపూర్, బ్రాహ్మణ బంజేరుపల్లి, ఎర్రవల్లి, సింగారం గ్రామాలకు చెందిన నిర్వాసితులు మాట్లాడుతూ ముంపు గ్రామాల సమస్యల గురించి గతంలో లేఖ పంపించడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కెసిఆర్ అసెంబ్లీకి వెళ్ళి మాకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు మా సమస్యల గురించి మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. తమకు కేటాయించిన కాలనీల్లో స్మశాన వాటికలను నిర్మించాలని, నష్టపరిహారం, ప్లాట్లు రాని వారికి వెంటనే పరిహారం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, గణపురం స్వామి, రాజు, ప్రభాకర్, నాయిని లింగం, రాజశేఖర్‌రెడ్డి, అరికెల స్వామి, గౌరప్ప స్వామి, చీర్ల మహేష్, శ్రీనివాస్, బాబుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆగిన మిషన్ భగీరథ-గ్రామాల్లో నీటి ఎద్దడి

-వ్యవసాయ బావులను ఆశ్రయిస్తున్న మహిళలు

నాగల్‌గిద్ద, మార్చి 18, ప్రభాతవార్త: మండల కేంద్రమైన నాగల్‌గిద్దతో పాటు మండలంలోని ముక్తాపూర్, రత్నా నాయక్ తండా వాసులు తాగునీటి ఎద్దడితో సతమతమవుతున్నారు. ఆయా గ్రామాలకు మిషన్ భగీరథ నీరు కొన్ని రోజులుగా ఆగిపోవడంతో ప్రజలు తాగునీటికి తహతహలాడుతున్నారు. గ్రామాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా ఆగిపోవడంతో తండా వాసులు వ్యవసాయ బావులను ఆశ్రయించి మండుటెండల్లో తాగునీటిని తెచ్చుకోవాల్సిన దుస్థితి దాపురించింది. సంబంధిత అధికారులు స్పందించి గ్రామాలకు మిషన్ భగీరథ నీరు సక్రమంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుని నీటి కటకట తీర్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు వినతి చేస్తున్నారు.

వ్యవసాయబావుల నుంచి తాగునీటిని తెచ్చుకుంటున్న గిరిజన మహిళలు

పట్టు పరిశ్రమతో అధిక లాభాలు

జాయింట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ లత

గజ్వేల్, మార్చి 18 (ప్రభాతవార్త): రాష్ట్రంలో పట్టు ఉత్పత్తిలో సిద్దిపేట జిల్లా ప్రథమ స్థానంలో ఉందని, జిల్లాలో 382 కుటుంబాలు సాగు చేపట్టి ప్రతి నెల లక్ష రూపాయల ఆదాయం పొందుతున్నారని జాయింట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ లత పేర్కొన్నారు. పట్టు పరిశ్రమ ఉమ్మడి మెదక్ జిల్లా సహాయ సంచాలకులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో మూడు రోజుల నుండి శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయంలో పట్టురైతులకు శిక్షణ తరగతులు నిర్వహించగా మంగళవారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా జాయింట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చరల్ లత పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట జిల్లాలో 1124 ఎకరాలలో మల్బరీ సాగు చేయడం ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఒక ఎకరా వరి పొలం సాగు చేసే నీటితో నాలుగు ఎకరాల మల్బరీ సాగు చేసుకోవచ్చని, ఒక్కసారి మల్బరీమొక్కలు నాటితే 20 సంవత్సరాల వరకు పంట వస్తుందన్నారు. ఒక్క ఎకరానికి 5500 మొక్కలు నాటుకోవాలని, ఒక ఎకరంలో మల్బరీ తోటలో ఉత్పత్తి చేసే పట్టు గూళ్ల ద్వారా ఏడాదికి రెండు నుండి మూడు లక్షల ఆదాయం వస్తుందన్నారు. పట్టు పరిశ్రమ ద్వారా సన్నకారు, చిన్నకారు రైతులు ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమ అని, రైతులకు అదనపు ఆదాయం ఇచ్చే పట్టు పరిశ్రమతో పాటు పాడి పరిశ్రమ సేంద్రీయ ఎరువులు ఉత్పత్తి చేపట్టవచ్చని, ఈ పట్టు పరిశ్రమ ద్వారా నిరుద్యోగ యువత జీవనోపాధి కల్పించుకోవచ్చని రైతులకు సూచించారు. మల్బరీ పంట 15 సెంటీగ్రేడ్ల డిగ్రీ నుండి 45 సెంటీగ్రేడ్ల డిగ్రీల ఉష్ణోగ్రతల మధ్య 500 మిల్లీమీటర్ల నుండి 2000 మిల్లీమీటర్ల వర్షపాతం తట్టుకొని పంట పెరుగుతుందన్నారు. రైతులు మరింత ఉత్సాహంతో పట్టుపరిశ్రమ అధికారుల సలహాలతో పరిశ్రమలు ఏర్పాటుచేసి లాభాలు పొందాలన్నారు. సిద్దిపేట జిల్లా హార్టికల్చర్ అధికారి సువర్ణ మాట్లాడుతూ రైతులకు అందాల్సిన సబ్సిడీలు, సేవలు జిల్లాలో రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సిలర్ రాజిరెడ్డి, డాక్టర్ యాదవ్, డాక్టర్ రాఘవేంద్రశర్మ, పట్టు పరిశ్రమల శాఖ అధికారి మల్లయ్య,ఏఎస్ఓ సిహెచ్.మల్లేశం, సయ్యద్ కరీముల్లాతో పాటు పట్టు పరిశ్రమ రైతులు పాల్గొన్నారు. శిక్షణ కార్యక్రమం అనంతరం వరంగల్ జిల్లా గీసుకొండ జనగామ పట్టు గుళ్ల మార్కెట్‌కి అవగాహన సందర్శన నిమిత్తం రైతులను తీసుకెళ్లారు.

సమావేశంలో మాట్లాడుతున్న పట్టు పరిశ్రమ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ లత

కలుషితమైన మంజీర దృశ్యం

మృతజీవాలతో మంజీర కలుషితం

-మంజీరలోకి మృతిచెందిన కోళ్ల పారవేత

పాపన్నపేట, మార్చి 18, ప్రభాతవార్త: కొందరు పవిత్ర మంజీరాను కలుషితం చేస్తున్నారు.మంజీరాను కలుషితం చేస్తున్న దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మండలం చుట్టూరా మంజీర నది ప్రవహిస్తోంది. ఎల్లాపూర్, పేరూర్ గ్రామాల మధ్య నుంచి మంజీరా నది గలగలమంటూ ప్రవహిస్తోంది. ఈ ప్రాంతంలోనే సర్పయాగం జరిగిందని చరిత్ర చెబుతోంది. సర్పయాగ బూడిద నేటికి ఇక్కడ దొరకడం శుభపరిణామం. పవిత్రమైన మంజీర నదిలో గుర్తు తెలియని దుండగులు వైరస్ సోకి మృతి చెందిన కోళ్ల కళేబారాలను పారేస్తుండటంతో మంజీర నీరు కలుషితం అవుతున్నాయి. నదిలో కుళ్లిపోయిన కోళ్ల కళేబారాలతో మంజీర నీరు పూర్తిగా కలుషితం అయి ప్రజలు మంజీరాలోకి పుణ్యాస్నానాలు ఆచరించేందుకు జంకే పరిస్థితి మూగజీవాలు నీరు తాగే పరిస్థితి ఉండదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోళ్ల కళేబారాలను పారేసే కొద్ది దూరంలోనే మెదక్ పట్టణానికి మంజీరు సరఫరా చేసే వాటర్ ప్లాంట్ ఉంది. కలుషితమైన నీరు మెదక్ పట్టణానికి సరఫరా అయ్యే అవకాశాలు ఉన్నాయని పట్టణ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మంజీర నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

తపస్పల్లి రిజర్వాయర్‌లోకి నీటిని వొదలండి

కొమురవెల్లి, మార్చి18,ప్రభాతవార్త : మండలంలో ఎండిపోతున్న పంటలను కాపాడుకునేందుకు తపస్పల్లి రిజర్వాయర్‌లోకి నీటిని విడుదల చేయాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులు మంగళవారం తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండిపోతున్న పంటలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో తమ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో పార్టీ నాయకులతో పాటు రైతులు ఉన్నారు.

బిఆర్ఎస్‌వి నాయకుల ముందస్తు అరెస్టు ...

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడంతో సంఘం రాష్ట్ర నాయకులు ఏర్పుల మహేష్,కొండ శ్రీధర్,గజ్జె వెంకటేష్‌లను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పోలీసులు పట్టుకున్న పీడీఎస్ బియ్యం

పిడిఎస్ బియ్యం పట్టివేత

నారాయణఖేడ్, మార్చి 18 ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్ మండలం మాసన్ పల్లి గ్రామం జాతీయ రహదారి-161 హైవే పై హైదరాబాద్ నుండి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు హైదరాబాద్ నుండి మహారాష్ట్రకు తరలిస్తున్న ఏపీ28టీఏ7550, ఏపీ28టీసీ9549 నెంబర్‌లు గల రెండు లారీల్లో 500 బస్తాలలో సుమారు 50 టన్నులు పెద్ద మొత్తంలో పీడీఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న సమాచారం మేరకు కల్హేర్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో రూ. 15 లక్షల విలువైన పీడీఎస్ బియ్యం లారీల్లో తరలిస్తుండగా పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. రెండు లారీలను సీజ్ చేసి, ఇద్దరు డ్రైవర్లను అదుపులో తీసుకొని దీనికి సంబంధించిన వారిని విచారిస్తున్న పోలీసులు అక్రమ రవాణా వెనుక ఉన్న ముఠాలను గుర్తించేందుకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

రేషన్ బియ్యం పట్టివేత

చిన్నశంకరంపేట,మార్చి 18,ప్రభాతవార్త: మండల పరిధి గవ్వలపల్లి చౌరస్తాలో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. గవ్వలపల్లిలోని శ్రీనివాస్ అనే వ్యాపారి వద్ద రేషన్ బియ్యం నిల్వ ఉన్నట్లు విశ్వసనీయ సమాచారంతో దాడులు చేసి 25.70 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు. వ్యాపారి శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు.

గవ్వలపల్లిలోని దుకాణంలో దాడులు నిర్వహిస్తున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

ఆత్మీయ మూర్తికి అశ్రునివాళి
సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించి ఆధ్యాత్మిక వేత్తగా ఎన్నో దైవిక కార్యక్రమాల్లో పాలుపంచుకొని, వ్యాపారవేత్తగా సిద్దిపేట ప్రజానికానికి సుపరిచితమై, అకస్మాత్తుగా మా నుండి దూరమై భగవంతుని సన్నిధిలో చేరినారు....
మీ రూపం, మీ ప్రేమ, మీ మధుర స్మృతులు ఎన్నటికీ మరువలేము...
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరలని ప్రార్థిస్తూ....
కీ॥శే॥ గట్టు రవిందర్ గారు
ప్రముఖ వ్యాపారవేత్త - సిద్దిపేట
మరణం: 08-03-2025
భార్య : గట్టు అరుణ,
కుమారులు : గట్టు సాయి కిషోర్, గట్టు సాయి శశాంక్
ద్వాదశ దినకర్మ
తేది : 19-03-2025, బుధవారం రోజున మం॥ 12-00 గం॥లకు
కార్యస్థలం : ఇ.నెం. 5-3-97, పారుపల్లి వీధి, సిద్దిపేట.
భారాతప్తహృదయాలతో...
గట్టు అమర్‌నాథ్
శివరామకృష్ణ జ్యువెల్లర్స్, సిద్దిపేట.
పద్మావతి జ్యువెల్లర్స్, సికింద్రాబాద్.
గట్టు ప్రవీణ్ కుమార్
గట్టుకృష్ణమూర్తి జ్యువెల్లర్స్, సిద్దిపేట
డా॥ గట్టు వెంకటేశ్వర్లు (U.K)
సిద్దిపేట
గట్టు సూర్యనారాయణ
జి.జె & సన్స్ ఎలక్ట్రికల్స్, సిద్దిపేట
గట్టు నాగకృష్ణ
గట్టు జగదీశ్వర్ జ్యువెల్లర్స్, స

కోటి తలంబ్రాల దీక్షలో బల్లి శ్రీనివాస్ దంపతులు

మర్కుక్, మార్చి 18 (ప్రభాతవార్త): గోటితో ఒలిచే కోటి తలంబ్రాల దీక్షలో మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్ ఉమామహేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి వడ్లను గోటితో ఒలిచి రామకోటి భక్త సమాజం అధ్యక్షుడు రామరాజుకు అందజేశారు. అనంతరం బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మా చేతులతో ఒలిచిన గోటి తలంబ్రాలు సాక్షాత్తు భద్రాచల కళ్యాణానికి వెళ్లడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వాములను చేయడం రామకోటి రామరాజు కృషి, పట్టుదల అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ దైవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

హత్నూర మార్చి 18,ప్రభాతవార్త: హత్నూర మండలం సిరిపురం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పది సంవత్సరాలపాటు కష్టపడ్డ ఫలితం ఇక ముందు రాబోతుందని దృష్టి పెట్టి చదవాలని ఇప్పటివరకు ఉపాధ్యాయులు ఇచ్చిన సూచనలను పాటించాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే మంజుల. పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మచ్చ విజయలక్ష్మి నరేందర్, చైర్మన్ జయమ్మ., నాగేష్ పాల్గొన్నారు

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

బెజ్జంకి, మార్చి 18, ప్రభాతవార్త : విద్యార్తుల ఫీజు రియాంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి పిలుపు మేరకు మంగళవారం మండల బిఆర్ఎస్ యువజన నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి స్థానిక పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు బిగుల్ల మోహన్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ప్రశ్నించే వారిని ప్రభుత్వం అణిచివేయాలని చూస్తుందన్నారు. అరెస్టు చేసిన వారిలో బిగుల్ల మోహన్, చాతవేని మహేష్, కల్లూరి అజయ్, బొనగిరి నవీన్, కత్తి అనిల్ తదితరులు ఉన్నారు.

అజాత శత్రువు బొమ్మ వెంకన్న

జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి

హుస్నాబాద్ రూరల్, మార్చి 18,ప్రభాతవార్త : అజాత శత్రువు మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న అని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్ కేడం లింగమూర్తి అన్నారు.మంగళవారం రోజున ఆయన 6వ వర్ధంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని నాగారం రోడ్డులో గల ఆయన విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్నతో కలసి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మ వెంకన్న అధికారం ఉన్నా లేకపోయినా ఈ నియోజకవర్గ అభివృద్ధి కోపం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పింగిల్ విందో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,మున్సిపల్ మాజీ చైర్మెన్ ఆకుల రజితవెంకన్న,నాయకులు చిత్తారి రవి,సత్యనారాయణ,అక్కు శ్రీనివాస్‌తో పాటు మాజీ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

వరి పంటలను పరిశీలించిన ఎవో

వెల్దుర్తి, మార్చి 18 ప్రభాతవార్త: మాసాయిపేట్ మండలంలోని బొమ్మరం గ్రామాన్ని మండల వ్యవసాయ అధికారి రామశివరావు సందర్శించారు. యాసంగి సీజన్‌లో ఎండ తీవ్రత వలన వరి పైరు ఎండి పోతుందని, భూగర్భ జలాలు తగ్గడం వలన వరి పంటలు నీటి ఎద్దడికి గురి కావడం జరుగుతుందన్నారు. వరి పైరును కాపాడుకోవాలంటే బోరు బావిలోని నీటి లభ్యతకు అనుగుణంగా పంటకు నీరు పెట్టాలని, నీటిని వృధా చేయకూడదని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈవో రజిత, రైతులు శంకర్, స్వామి, యాదగిరి, మల్లేష్, కుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

పదవ తరగతి విద్యార్థులు పరీక్ష సామాగ్రి పంపిణీ

వెల్దుర్తి, మార్చి 18 ప్రభాతవార్త: కొప్పులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్చి, 2025 పదవ తరగతి పరీక్షకు హాజరు కానున్న విద్యార్థులకు జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి, ప్యాడ్‌లు, పెన్నులు అందించడం జరిగింది.

ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మీ

చిన్నశంకరంపేట, మార్చి 18,ప్రభాతవార్త: పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ ఉందని మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. మంగళవారం చిన్నశంకరంపేటలో వివిధ గ్రామాలకు చెందిన 52 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, 15 మందికి సీఎం సహాయనిధి చెక్కులను అందించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్క లబ్దిదారునికి సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్, పార్టీ మండలాధ్యక్షుడు సాన సత్యనారాయణ, పట్టణ మాజీ సర్పంచి రాజారెడ్డి, నాయకులు పండరి గౌడ్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

పదిలో మంచి ఫలితాలు సాధించాలి : డిఇవో

చిన్నశంకరంపేట, మార్చి 18,ప్రభాతవార్త: పదవ తరగతిలో మంచి ఫలితాలు తీసుకరావాలని జిల్లా విద్యాధికారి రాధకిషన్ అన్నారు. మంగళవారం మండల పరిధి సూరారంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవతరగతి పరీక్షలను ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతంగా వ్రాయాలని తెలిపారు. పట్టుదలతో చదవితే విజయం సాధిస్తారన్నారు. ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలో నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు కష్టపడి పని చేస్తున్నారని తెలిపారు. పది పరీక్షల అనంతరం ప్రభుత్వ కళాశాలలో ఆయా రంగాలకు సంబంధించిన కోర్సులు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, వెంకటేశం, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

చిన్నశంకరంపేట, మార్చి 18,ప్రభాతవార్త: ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బ్యాగులను పంపిణి చేసినట్లు మండల విద్యాధికారి పుష్పవేణి తెలిపారు. రాష్ట్రీయ గ్రామీణ సారక్షత మిషన్ ద్వారా యూ-డిఐఎస్ఈ వెబ్ పోర్టల్‌లో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఒకటవ తరగతి చదువుతున్న విద్యార్థుల వివరాలను నమోదు చేసిన ఆదారంగా వారికి బ్యాగులను చిన్నశంకరంపేటలో అందించినట్లు ఆమె తెలిపారు. విద్యార్థుల వివరాలను క్రమం తప్పకుండా వెబ్ పోర్టల్‌లో పొందుపర్చాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన శాసనసభకు ధన్యవాదాలు

-ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్ర ప్రభాకర్ మాదిగ

కొల్చారం, మార్చి 18 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపిన రాష్ట్రశాసనసభకు ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిఎపారు. బిల్లు ప్రవేశపెట్టిన కాం గ్రెస్ పార్టీకి, మద్దతు తెలిపిన బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులకు పేరుపేరునా ఉద్యమాభివందనాలు తెలుపుతున్నామన్నారు.

తిమ్మక్కపల్లిలో చిరుత పులి సంచారం

రాయపోల్ మార్చి 18 ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మక్కపల్లి గ్రామ శివారులోని పెద్ద చెరువు సమీపంలో చిరుతపులి సంచరించడంతో తిమ్మక్కపల్లి,రాయపోల్ గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. మంగళవారం రాయపోల్ మండల పరిధిలోని తిమ్మక్కపల్లి గ్రామ శివారులో సాయంత్రం చిరుతపులి కనిపించడంతో రైతులు ఫోన్‌లో వీడియో తీసారు. వెంటను అటవి శాఖ అధికారులకు సమాచారం అందజేసారు.అలాగే తిమ్మక్కపల్లి, రాయపోల్ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పంట చెనులోకి ఒంటరిగా వెళ్లకూడదని రాయపోల్ ఎస్ఐ రఘుపలి ప్రజలకు సూచించారు.ఎప్పుడు లేని విధంగా చిరుతపులి సంచరించడంతో తిమ్మక్కపల్లి, రాయపోల్ పరిసర గ్రామాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటున్నారు. అటవిశాఖ అధికారులు వెంటనే స్పందించి చిరుతను బంధించి ప్రజలను రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జాతీయస్థాయి షాట్‌పుట్ క్రీడాకారులకిప్రోత్సాహకం అందజేత

దుద్యాల్, మార్చి 18, ప్రభాతవార్త:

మండలపరిధిలోని హస్నాబాద్ గ్రామానికిచెందిన అల్వాల్ సాయికిరణ్ జాతీయస్థాయి షార్ట్‌పుట్ క్రీడాకారుడిగా కొంతకాలం నుండి పలు ఈవెంట్లలో రాణిస్తున్నాడు. ప్రస్తుతం ఆయన సెంట్రల్ గవర్నమెంట్ సహకారం తో గచ్చిబౌలి ఇండోర్‌స్టేడియంలో ప్రత్యేకశిక్షణ పొందుతు న్నారు. ఆయన గతంలో రాణించిన విజయాల ం దృష్టిలో పెట్టుకొని నెల్లార్డ్ పాఠశాల, ఇన్నింగ్స్-2 ఐటి కంపెనీ హైదరాబాద్ వారు క్రీడాకారుడు సాయికిరణ్‌కు రూ.20వేల ప్రోత్సాహం అందించారు. హస్నాబాద్ గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయవేత్త చంద్రశేఖర్‌రెడ్డి ప్రత్యేకచొరవ తీసుకొని ఈప్రోత్సాహకాన్ని కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి చేతులమీదుగా అందించారు.

ఉద్యోగులకు 2 డిఏలు వెంటనే విడుదల చేయాలి

టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్

సంగారెడ్డి బ్యూరో, మార్చి 18 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు బకాయి పడ్డ నాలుగు విడతల డీఏలలో రెండు డీఏలు తక్షణమే విడుదల చేయాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీఎన్జీవో భవన్‌లో పంచాయతీ కార్యదర్శుల ఫోరం బాధ్యులు సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగులు గత మూడు సంవత్సరాలుగా పెరిగిన నిత్యవసర ధరల కనుగుణంగా రావలసిన డీఏల పెరుగుదల కోసం ఎదురుచూస్తూ నిరాశ నిస్పృహాలతో మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, సంక్షేమ పథకాల పేరుతో ఉద్యోగులు వేతనాలు పొందడం లేదని ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన పేద ప్రజలకు అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వ కీర్తి ప్రతిష్టలు పెంచే విధంగా ఉద్యోగులు తాపత్రయ పడుతున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు, నూతనంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్ర పునర్నిర్మానికై ఉద్యోగులు

మాట్లాడుతున్న దొంత నరేందర్

రెండు గంటలు అదనంగా ప్రభుత్వ సమయానికి నిమిత్తం లేకుండా పనిచేసిన సందర్భాన్ని గుర్తు చేశారు. విధి నిర్వహణలో అంకితభావంతో అదనంగా ఇప్పటికైనా పనిచేయడానికి ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. లక్షల మంది విద్యార్థులతో ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షలలో మెరిట్ సాధించి ఉద్యోగం సంపాదించి ప్రజలకు సేవ చేస్తూనే వేతనం తీసుకుంటున్న సగటు ఉద్యోగిని విస్మరించడం తగదన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదమే ఉద్యోగుల పక్షపాతిగా పేర్కొంటున్న నూతన ప్రభుత్వం పునరావృతం చేయకుండా ఉద్యోగుల పట్ల చిత్తశుద్ధి చూపి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని తెలియజేశారు. అంతకుముందు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సందిల బలరాం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం కార్యదర్శులు తమ వేతనంలో నుంచి డబ్బులు వెచ్చించి ప్రభుత్వం వద్ద బిల్లులు సమర్పించి సంవత్సరాలుగా వేచి చూడడం ఇబ్బందిగా మారిందని అన్నారు, పెండింగ్‌లో ఉన్న కార్యదర్శులు గ్రామాభివృద్ధి కోసం వెచ్చించిన బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్‌తో కలిసి పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరణ కాపాడిన ఉద్యోగులకు సభ్యత్వ నమోదును అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో తూప్రాన్ యూనిట్ అధ్యక్షులు శంకర్ గౌడ్, ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కర్, రాకేష్, లింగప్ప, రవి, రజిత, రమేష్, నవీన్, శ్రీకాంత్, వెంకటరామిరెడ్డి, తదితర పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించండి: మున్సిపల్ సిబ్బంది

షాద్‌నగర్ రూరల్, మార్చి 18, ప్రభాతవార్త: షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని వ్యాపార ఇతర బకాయిలు చెల్లించని పలు దుకాణాదారులకు మున్సిపల్ అధికారులు నోటీసులు జారీచేశారు. మంగళ వారం పట్టణంలోని పలుదుకాణాలకు నోటీసులు అందజేసి షట్టర్లకు తాళాలు వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, మున్సిపల్‌పరిధిలో పన్నులు కట్టని దుకాణాలకు నోటీలు ఇవ్వడం జరుగుతుందని, చాలాకాలంగా పెండిం గ్‌లో ఉన్న బకాయిదారుల షట్టర్లకు తాళాలు వేయడం జరుగుతుందని వారు వివరించారు. పన్నులు సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహక రించాలని వారు పట్టణవాసులకు సూచించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉన్నారు.

బైక్ పార్కింగ్ లేక ప్రయాణికుల ఇబ్బందులు

-ఆర్టీసీ బస్టాండ్‌లో 4నెలలుగా మూతపడిన బైక్ పార్కింగ్ స్థలం

షాద్‌నగర్ రూరల్, మార్చి 18, ప్రభాతవార్త: షాద్‌నగర్‌పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన బైక్‌పార్కింగ్ గత నాలుగునెలలుగా మూతపడి ఉంది. దీంతో చాలామంది ప్రయాణికులు తమవాహనాలను ఎక్కడ పార్కుచేయాలో తెలి యక తికమకపడుతున్నారు. కొందరు బస్టాండ్ ఆవరణలో ఉన్న ఖాళీస్థలాలో వాహనాలను పార్కుచేసినా, తమవాహనాలకు భద్రతలేకుండా పోయిం దని వాపోతున్నారు. టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తిచేసి సమస్యను పరిష్కరించాలని పలువురు వాహనదారులు, ప్రయాణికులు కోరుతున్నారు. ఒకవేళ టెండర్లప్రక్రియ ఆలస్యమైతే ఆర్టీసీ అధికారులే సిబ్బందితో పార్కింగ్‌ను నిర్వహించాలని, ఆర్టీసీకి వచ్చే ఆదాయాన్ని వృథాచేయడం బాధాకరమైన విషయమని పలువురు వాపోతున్నారు.

ప్రొటోకాల్ ఉల్లంఘనపై మున్సిపల్ చైర్‌పర్సన్ అసహనం

కొత్తూర్, మార్చి 18, ప్రభాతవార్త: కొత్తూర్ మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలన్ని కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే జరుగుతున్నాయని బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి కుటుంబడిందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చెప్పడం ఆయన స్థాయికి ఏమాత్రం తగదని మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేం దర్‌యాదవ్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ కొత్తూర్ మున్సి పాలిటీని దత్తత తీసుకుని అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్లు కొస్గి శ్రీనివాస్, చింతకింది చంద్రకళరాజేందర్‌గౌడ్, మాధవి గోపాల్‌గౌడ్‌లతో పాపిరస్ పోర్ట్‌లో విలేకర్లసమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎన్నికల ముందు మంజూరైన పనులను ఇప్పుడు కాంగ్రెస్‌ప్రభుత్వం చేస్తుందని, అందుకు సంబంధించిన ప్రొసిడింగ్ కాపీలను మీడియాకు చూపించారు. బిఆర్ఎస్ నాయకులు చూపెడుతున్న ప్రొసిడింగ్ కాపీలు చిత్తుకాగితాలని కాంగ్రెస్‌ప్రభుత్వ వచ్చాకనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిధులు మంజూరుచేయడంతోనే పనులు జరుగుతున్నా యని కాంగ్రెస్‌పార్టీ నాయకులు చెబుతున్నారని అదేనిజమైతే అందుకు సంబంధించిన ప్రొసిడింగ్‌కాపీలతో కాంగ్రెస్‌నాయకులు ముందుకు తీసుకు రావాలని ఆమె సవాల్ విసిరారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులు కొన్నిపనులు వెనక్కి వెళ్లిపోతున్నాయని, కాంగ్రెస్‌కు అభివృద్ధిపట్ల చిత్తశుద్ధి ఉంటే అట్టి పనులను పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో కర్రోళ్ల లక్ష్మయ్య, శివచారి, రవినాయక్, సిటీ కేబుల్ వెంకటేశ్, ఓం ప్రకాష్‌చారి, బండి శ్రావణ్‌యాదవ్, రాఘవేందర్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

మాజీ ఎంపికి నాయకుల సన్మానం

ఘట్‌కేసర్, మార్చి 18, ప్రభాతవార్త: మాజీ హోంశాఖమంత్రి, మాజీ రాజ్యసభసభ్యులు తూళ్ల దేవేందర్‌గౌడ్‌ను మంగళవారం ఘట్‌కేసర్ నాయకులు సన్మానించారు. ఘట్‌కేసర్ ఉమ్మడి మండలానికి చెందిన పలువురు టిడిపి, బీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు దేవేందర్‌గౌడ్‌నుకలిసి శాలువాతోసన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఆయన 73వ జన్మదినంసందర్భంగా నాయ కులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఘట్‌కేసర్ రైతుసేవా సహకారసంఘం మాజీచైర్మన్లు సార శ్రీనివాస్‌గౌడ్, డొంకెన బిక్షపతిగౌడ్, మాజీ సర్పంచులు వేముల సంజీవగౌడ్, వరిగంటి వెంకటేశ్‌గౌడ్, మాజీ ఎంపిటిసి రంగ పరమేశ్‌గౌడ్, మాజీఉపసర్పంచ్ రాజబోయిన యాదగిరియాదవ్, నాయ కులు టి.మహేశ్ బాబు, ఎండి.సిరాజ్, సదానంద్, రాంబాబు, సార అభి గౌడ్ పాల్గొన్నారు.

తపాలాశాఖ ద్వారా తలంబ్రాలు

షాద్‌నగర్, మార్చి 18, ప్రభాతవార్త: భద్రాద్రిశ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణమహోత్సవం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం తపాలాశాఖద్వారా తలంబ్రాలు నేరుగా ఇంటికి అందిస్తామని తపాలాశాఖ షాద్‌నగర్ సబ్‌డివిజన్ సహాయపర్యవేక్షకుడు చల్లా రవి కుమార్ పేర్కొన్నారు. ఈనెల 31వ తేదీ సాయంత్రం 5గంటలవరకు రూ. 450 చెల్లించినవారికి అంతరాలయార్చన 10గ్రాములు,కళ్యాణతలంబ్రాలు, రెండుముత్యాలు,కలకండప్రసాదం,అక్షింతలు,పసుపు,కుంకుమ, రూ.150 చెల్లిస్తే ముత్యాల తలంబ్రాలు అందిస్తామన్నారు.

భగీరథ కాలనీవాసుల విహారయాత్ర

షాద్‌నగర్, మార్చి 18, ప్రభాతవార్త: పట్టణంలోని భగీరథ కాలనీవాసులు పామాపురం రామేశ్వర దేవా లయం, శ్రీరంగపురం రంగనాయకస్వామి దేవాలయం, సింగోటం నృసింహ్మస్వామి దేవాలయం, సోమశిల దేవాలయాలను దర్శించుకొని అర్చన, ప్రత్యేకపూజలు చేసినట్లు కాలనీ అభివృద్ధికమిటీ అధ్యక్షుడు గోద మాధవులుయాదవ్, ప్రధానకార్యదర్శి పాలకొండ సందీప్‌గౌడ్, కోశాధి కారి మానపాటి ప్రదీప్‌కుమార్, పి.సుదర్శన్‌గౌడ్, మంగులాల్‌నాయక్, శ్రీశైలం, సోంపూర్, పి.శ్రీనివాస్, రవీందర్, పరంధాములు, సోమేష్, హేమంత్‌కుమార్, రాంమోహన్, మనోహర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, వెంకటరెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, కృష్ణయ్య గౌడ్, దశరథ్, రాజు, బాల మురళీకృష్ణ, వంశీకృష్ణ, లింగారెడ్డి, పాండు నాయక్, చందునాయక్, గోపాల్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతోనే ఉద్యోగ నియామకాలు

ఘట్‌కేసర్, మార్చి 18, ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయకముందే టిజిపిఎస్‌సి గ్రూప్-1, 2,3 పరీక్షాఫలితాలను, ప్రకటనను నిలిపివేయాలని ఎంఆర్‌పీఎస్ జాతీయనాయకులు సగ్గు శివకుమార్ డిమాండ్‌చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు ఉద్యోగాల నియామకాలు చేపట్టకూడదని డిమాండ్ చేస్తూ మంగళవారం ఘట్‌కేసర్ బస్‌టెర్మినల్ ఎదురుగా నిరసనదీక్షలు చేపట్టారు. సిఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో ఇచ్చిన వాగ్దానంమేరకు వర్గీ కరణ ప్రకారం ఎస్సీలను గ్రూపులుగా విభజించి విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈసందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయ కులు మొల్గురం నరేందర్, రొడ్డ యాదగిరి, నాగులపల్లి శ్రీనివాస్, కడుపొల్ల మధులు దీక్షలోకూర్చొని నిరసనతెలిపారు. పలువురు ఎంఆర్ పిఎస్ రాష్ట్ర,జిల్లానాయకులు వచ్చి దీక్షచేస్తున్న నాయకులకు సంఘీభావం తెలిపారు.

గురుకుల్ అభివృద్ధి కోసం కృషి చేయాలి

ఘట్‌కేసర్, మార్చి 18, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ గురుకుల్ విద్యాసంస్థకు పూర్వవైభవం తీసుకురావడానికి మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉత్తరాల ఉద్యమం 42వ రోజులకు చేరింది. మంగళవారం గురుకుల్ పూర్వవిద్యార్థి మామిళ్ల రమేశ్‌యాదవ్ తపాలాకార్యాలయంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ప్రతిపక్షనేత, మంత్రులకు ఉత్తరాలను రాసి స్పీడ్‌పోస్టుద్వారా పంపించారు. గురుకుల్ శిథిలావస్థలో ఉందని తరగతి గదుల కూలిపోయేదశలో ఉన్నాయని, టీచర్లు, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. జనచైతన్య సేవాసమితి ఆధ్వర్యంలో గతంలో తరగతిగదులపై కొత్తరేకులు, రంగులు వేయించారని తెలిపారు. గురుకుల్‌ను అభివృద్ధిచేయాలని పూర్వవిద్యార్థులు, విద్యార్థి సంఘాలు పలుసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులుకు మొరపెట్టుకున్నా ఫలితం లేదని వాపోయారు. ఈకార్యక్రమంలో కంది ప్రేమ్‌కుమార్, నర్రి కాశయ్య, రాజరాజు, గాజుల వీరేందర్‌యాదవ్, అబ్బాస్‌ఆలీ, ప్రసన్న, శివరాత్రి సురేశ్, ప్రశాంత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మార్చి 18, ప్రభాతవార్త: పకడ్బందీగా కులగణన పూర్తిచేసి బిసి జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బిసి కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఆ కోటాకు చట్టబద్ధత కల్పిస్తూ రాష్ట్ర శాసనసభలో బిల్లును ఆమోదించిన నేపథ్యం లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శుభా కాంక్షలు తెలిపారు. రాష్ట్రమంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, వి.హనుమంత రావు, బిసి సంఘాల నాయకులతో పాటు సిఎంను కలిసి పుష్పగుచ్చం అందజే సినట్లు ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని తెలంగాణ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి చరిత్ర చిరకాలం నిలిచి ఉంటుందని ఈసందర్భంగా ఎమ్మెల్యే శంకర్ కొనియాడారు.

ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్‌ప్రభుత్వం

షాద్‌నగర్ రూరల్, మార్చి 18, ప్రభాతవార్త: కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికలప్రచారంలో హామీలు ఇచ్చి వాటిని నేరవేర్చకుండా ప్రజలను మోసంచేస్తుందని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి అన్నారు. మంగళవారం శాసన మండలిలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలంతా కలిసి ప్రియాంకజీ స్కూటీ కహాహై అంటూ వినూత్నంగా నిరసనలుచేశారు. ఈసందర్భంగా ఉమ్మడిమహబూబ్ నగర్ స్థానికసంస్థల ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి స్థానిక మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అయినాకూడా ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదని ఆయన ఎద్దేవాచేశారు. ఇచ్చినహామీలను అమలు చేయడం లేదంటూ ప్రియాంకజీ స్కూటీ కహా హై అంటూ ఆయన ప్రశ్నించారు. ఎన్ని కల సమయంలో కాంగ్రెస్‌పార్టీ దొంగహామీలు గుప్పించి ప్రజలను మోసంచేసిం దని ఆయన విమర్శించారు. విన్నూతనిరసనలో బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంపై అవగాహన

నర్సాపూర్,మార్చి 18, ప్రభాతవార్త : దేశంలో ఒకేసారి జమిలి విధానంతో ఎన్నికలు జరిగితే దేశ అభివృద్ధి జరుగుతుందని బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ అసెంబ్లీ స్థాయి పరిధిలో బిజెపి ఆధ్వర్యంలో ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులుపాపగారి రమేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్ల

సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

సిఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

సిద్దిపేట అర్బన్, మార్చి 18,ప్రభాతవార్త : ప్రజలకు ఇచ్చిన మాట మేరకు బిసి బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, సిఎం రేవంత్‌రెడ్డికే దక్కుతుందని ఆ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. అసెంబ్లీలో బిసి బిల్లు ప్రవేశపెట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ వారు మంగళవారం నాయకులు, కార్యకర్తలు ముస్తాబాద్ చౌరస్తా నుంచి పాత బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహల ప్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మహేందర్‌రావు, యాదగిరి, ఎల్లం యాదవ్, లక్ష్మీ, మహేందర్, పూజల గోపికృష్ణ, సతీష్, వహాబ్, అజ్మాత్, సందీప్‌యాదవ్, సాయిప్రతాప్, జనార్ధన్, ఎర్ర మహేందర్, రజిని, నవాజ్, అక్బర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలి : సిఐ కోండ్ర శ్రీనివాస్

మాట్లాడుతున్న సిఐ శ్రీనివాస్

అక్కన్నపేట, మార్చి 18, ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ సహకరించాలని హుస్నాబాద్ సిఐ కోండ్ర శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ర్యాగడోనిపల్లి గ్రామంలో ఎస్ఐ విజయ్‌భాస్కర్‌తో కలిసి కనువిప్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. మనిషికి ఆశ, భయం వల్లే సైబర్ నేరాలు జరుగుతున్నాయని చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌చేసి బ్యాంకుల వివరాలు, ఓటిపి లాంటివి అడిగితే చెప్పవద్దని, ఒకవేళ సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదుచేయాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. మూడ నమ్మకాలు, గంజాయి, మత్తు పదార్థాలు గురించి పోలీస్ కళాబృందంతో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ కళాబృందంతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణ తలంబ్రాల పోస్టర్ ఆవిష్కరణ

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న డిఎం వెంకటేశ్వర్లు, సిబ్బంది

హుస్నాబాద్ రూరల్, మార్చి 18, ప్రభాతవార్త : శ్రీభద్రాచల సీతారాముల కళ్యాణ తలంబ్రాలకు సంబందించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం పట్టణంలోని బస్‌డిపోలో డిఎం వెంకటేశ్వర్లు సిబ్బందితో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం నుండి శ్రీరాముల వారి కళ్యాణానికి భద్రాచలం వెల్లలేని భక్తుల కోసం స్వామివారి తలంబ్రాలలను పొందే అవకాశం ఆర్టీసి కల్పించిందన్నారు. ఈ తలంబ్రాలు కావాలనుకునే భక్తులు హుస్నాబాద్ బస్టాండ్‌లోని కార్గో కార్యాలయంలో రూ 151 చెల్లించి తలంబ్రాలతోపాటు రెండు ముత్యాలను పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అకౌంటెంట్, సెక్యూరిటీ హెడ్‌గార్డు, గ్యారేజీ సిబ్బంది, ఎడిసిలతో పాటు తదితరులు ఉన్నారు.

రంజాన్ తోఫాలపై రాజకీయం చేయొద్దు

మాట్లాడుతున్న ఇమామ్(అత్తు)

సిద్దిపేట అర్బన్, మార్చి 18,ప్రభాతవార్త: రంజాన్‌మాసంలో స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న రంజాన్ తోపాలపై తంజీం నాయకులు రాజకీయం చేయొద్దని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేటలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ప్రజలు పండుగను ఘనంగా జరుపుకునేందుకు ముస్లిం కమ్యూనిటీకి చెందిన పెద్దలు వ్యాపారస్తులు స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు రంజాన్ కిట్టులను అందజేస్తున్నారని తెలిపారు. అలాంటివారికి అల్లాహ్ ఎప్పుడు తోడుగా ఉంటాడని తెలిపారు. పవిత్రమాసంలో రంజాన్ పండుగ సందర్భంగా రాజకీయాలకు తావు ఇవ్వొద్దన్నారు. స్వచ్ఛంద సంస్థలు ఇచ్చిన రంజాన్ తోపాలను తంజీం నాయకులే పంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు గయాజుద్దీన్, ఫయాజ్, హర్షద్, నాజ్జు పాల్గొన్నారు.

7వ రోజుకూ చేరిన ఎంఆర్‌పిఎస్ నిరసన దీక్షలు

సిద్దిపేట రూరల్, మార్చి 18, ప్రభాతవార్త : పద్మశ్రీ గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగలకు సముచిత న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఆవరణలో చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారంతో 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షుడు జేరిపోతుల లక్ష్మణ్ మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి మాదిగలకు న్యాయం చేస్తానని హామీఇచ్చి తీర మాటతప్పి గ్రూపు-1, 2, 3 ఫలితాలను విడుదల చేయడం సరికాదన్నారు. అసెంబ్లీలో వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన తర్వానే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు కాకి కొండల్, మల్ల మారి రంగరాజు, రామగల్ల ప్రసాద్, సైదుల అరుణ్,బండకింది మల్లయ్య, జీడిపల్లి రాజశేఖర్, గాజుల రవి, కొట్టెపల్లి పర్శరాములు, ఎర్ర మురళి, మాంకాలి అశోక్, చంద్రయ్య, రాములు,నరేష్, యాదగిరి, కర్రె కనకయ్య పాల్గొన్నారు.

దీక్షలో కూర్చున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కొనసాగుతున్న తునికి శ్రీనల్ల పోచమ్మ జాతర

ఘనంగా బోనాలు, అగ్నిగుండాలు.. దేవదాయ, ధర్మదాయ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్

కౌడిపల్లి, మార్చి 18, ప్రభాతవార్త: తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయం జాతరఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం ఉత్సవాల్లోభాగంగా రెండవ రోజున బోనాలు, అగ్ని గుండాలు తొక్కుడు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మధ్యహ్నం 12 గంటలకు మహిళలు డప్పుచప్పుల నడుమ సామూహికంగా బోనాలను ర్యాలీగా తీసుకువచ్చి ఆలయం చుట్టూ ప్రదక్షిణలుచేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించినారు. తునికి శ్రీనల్ల పోచమ్మ జాతర ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించడానికి విచ్చేసిన రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ ఆసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌ను ఆలయ ఇన్‌చార్జి ఈవో వి. రంగారావు, ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈవో వి.రంగారావు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు శివప్ప శ్రీనల్ల పోచమ్మ ఆలయ ఎదుట ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అగ్నిగుండాలకు వేద మంత్రాలతో విశేష పూజలు చేసిన పిదప భక్తులు, శివసత్తులు పూనకాలతో, మరి కొంత మంది భక్తులు బోనాలతో అగ్నిగుండాలను తొక్కుకుంటూ వెళ్లి అమ్మవారిని దర్శించుకుని, బోనం నైవేద్యం సమర్పించారు. బోనాల ఉత్సవాలను తిలకించడానికి జిల్లా నలుమూల నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు జాతరకు తరలివచ్చారు. అమ్మవారికి భక్తులు జంతు బలి ఇచ్చి మొక్కులను తీర్చుకున్నారు. కాగా ఈఓ, కమిటీ సభ్యులు తాగునీటి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు. ఆలయం వద్ద భక్తులు ఏర్పాటు చేసుకోన్న గుడారాల ప్రాంతాలను స్థానిక ఎస్సై రంజిత్‌కుమార్, ఎఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. వేసవి దృష్ట్యా భక్తులకు ఎండ వేడిమి నుండి రక్షించుకోవడానికి ఈఓ చల్లటి పందిళ్లు వెయించారు. అలాగే ఆరోగ్య వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి, భక్తులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూచన్‌పల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ఈవో వి.శ్రీనివాస్, ఆయా దేవాలయాల సిబ్బంది సూర్యశ్రీనివాస్‌గౌడ్, మల్లికార్జున్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శంకర్ రెడ్డి, కమిటీ మాజీ చైర్మన్లు చల్ల మల్లేశం, తాళ్ల గోపాల్‌రెడ్డి, బండ సాయాగౌడ్, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, శేఖర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అగ్నిగుండాలను తొక్కుతు వెళ్లి అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు, శివసత్తుల దృశ్యం.

రంగనాయకసాగర్ ఎస్-5 కాల్వను పరిశీలిస్తున్న దృశ్యం

మాజీ ఎమ్మెల్యే అసత్య ప్రచారాలను మానుకోవాలి

బెజ్జంకి, మార్చి 18, ప్రభాతవార్త : మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చేసిన తప్పిదాలను ఒప్పుకోలేక ప్రభుత్వంపై, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై అసత్యాలను ప్రచారం చేస్తున్నారని ఎఎంసి చైర్మన్ పులి కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం రంగనాయకసాగర్ నుంచి ఎస్-5 కాల్వను నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కాలువ ఏర్పాటుకు భూమిని సేకరించకుండా పదేళ్లు కాలయాపనచేసి ఇప్పుడు గుండారంలో ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లే పంట పొలాలకు నీరు అందక ఎండిపోతున్నాయని వ్యాఖ్యాలు చేయడం సిగ్గుచేటన్నారు. అన్న పూర్ణ రిజర్వాయర్ నుంచి డి-7 కాలువను ఫాం హౌస్ వరకు మళ్లించుకొని రైతులను మోసం చేసిన ఘనత బాలకిషన్‌కే దక్కుతుందన్నారు. ప్రభుత్వంపై ఎమ్మెల్యేపై అసత్యపు ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్, డైరెక్టర్లు, దేవస్థానం చైర్మన్, పార్టీ నాయకులు చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, అక్కరవేణి పోచయ్య, ప్రభాకర్, గూడెల్లి శ్రీకాంత్, కొంకటి రాములు, జనగాం శంకర్, బండిపెల్లి రాజు, మచ్చ కుమార్, కర్రెవుల సందీప్, పోతిరెడ్డి మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలకు బాట వేయండి

గుంతల రోడ్డును చూపుతున్న తీగుల్ గ్రామ రైతులు

జగదేవ్‌పూర్, మార్చి 18 (ప్రభాతవార్త): వర్షాకాలంలో పంట పొలాలకు వెళ్లి వ్యవసాయం సాగించాలంటే రోడ్డు లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామని తీగుల్ గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని తీగుల్ గ్రామంలో దాదాపు వంద మంది రైతులు సాగుచేసే పంట పొలాలకు సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో వర్షాకాలంలో ఎరువులు తీసుకెళ్లడానికి, సాగు చేసేందుకు ట్రాక్టర్లు వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. తీగుల్ నుండి గజ్వేల్ మండలం హవాయిగూడ మీదుగా దాతర్‌పల్లి వరకు 200 మంది వ్యవసాయం చేస్తున్నామని తెలిపారు. వెయ్యి ఎకరాలకు పైగా సాగు భూమి ఉందని అక్కడ పంట పొలాలకు వెళ్ళేందుకు నక్షబాట ఉందన్నారు. కాగా బండ్ల బాట సరిగా లేకపోవడం వల్ల ప్రతి వర్షాకాలంలో పంట సాగుకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, అధికారులు చొరవ తీసుకొని రోడ్డును నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పర్వతాలు, మల్లేశం, నాగేందర్, బీరయ్య, మల్లవ్వ, కరుణాకర్, నర్సింలు, ఐలయ్య, అశోక్, కనకయ్య, మల్లయ్య, లింగం, కిసాన్, ఆంజనేయులు, జహంగీర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండ సిఎం రిలీఫ్‌ఫండ్

వర్గల్, మార్చి 18 (ప్రభాతవార్త): సిఎం రిలీఫ్‌ఫండ్ నిరుపేదలకు ఎంతో అండగా ఉంటుందని నెంటూర్ మాజీ ఎంపిటిసి శ్యామల షాదుల్లాగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం గ్రామానికి చెందిన నీరుడి నర్సమ్మకు సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు సిఎం సహాయనిధి భరోసా కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కనకరాజు, లక్ష్మారెడ్డి, రాఘవరెడ్డి, లింగ కిష్టయ్య, వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతుబంధు రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవి రవీందర్

ఎండిన పంటలకు నష్టపరిహారం అందించాలి

-రైతుబంధు రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవి రవీందర్

గజ్వేల్, మార్చి 18 (ప్రభాతవార్త): గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని సాగు నీరు లేక ఎండిన పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్, బెండె మధు, మర్కుక్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డిలు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి వరి పంట వేస్తే నీరు లేక పూర్తిగా ఎండిపోయాయని, ఎకరానికి రూ.15వేల చొప్పున నష్టపరిహారం అందించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుచూపుతో చెరువులు, కుంటలను నింపకపోవడంతో రాష్ట్ర రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, చెరువులు, బోర్లు ఎండిపోగా, కరెంటు సరిగ్గా లేక మోటార్లు కాలిపోవడంతో పంట పెట్టుబడి కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక రైతులు ఆత్మహత్యలకు పూనుకుంటున్నారని అన్నారు. నూటికి 60 శాతం మందికి రైతుబంధు రాక ఇబ్బందులు పడుతున్నారని, రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రైతులను ఆదుకోకుంటే రానున్న రోజుల్లో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

భక్తుల ఇంటికే భద్రాద్రి తలంబ్రాలు : డిఎం

తలంబ్రాల బుకింగ్ రశీదు ఇస్తున్న డిపో మేనేజర్ పావన్

గజ్వేల్ టౌన్, మార్చి 18 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో లాజిస్టిక్స్ ద్వారా భక్తుల ఇంటికే భద్రాద్రి సీతారాముల తలంబ్రాలు చేర్చుతామని డిపో మేనేజర్ పావన్ తెలిపారు. మంగళవారం తలంబ్రాల బుకింగ్ రశీదులను డిపో ఆవరణలోని కార్యాలయంలో ప్రదర్శించి మాట్లాడారు. ఆసక్తి గల భక్తులు ఆర్టీసీ బస్టాండ్‌లోని కార్గో లాజిస్టిక్స్ ఆఫీసులో డిపో మార్కెట్ ఎగ్జిక్యూటీవ్, కార్గో ఏజెంట్ వద్ద రూ.151 చెల్లించి బుకింగ్ చేసుకోవాలని చెప్పారు. బుకింగ్ చేసుకున్న భక్తులకు కళ్యాణం అనంతరం తలంబ్రాలు ఇళ్ల వద్దనే అందజేస్తామని చెప్పారు. సీతారాముల కళ్యాణానికి వెళ్లలేని భక్తులు అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. తలంబ్రాల బుకింగ్ కోసం 9154298668, 7386367677 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

ఫొటో/సిద్దిపేట-9 : నివాళులర్పిస్తున్న దృశ్యం

మాజీ ఎమ్మెల్యేకు ఘన నివాళులు

కోహెడ, మార్చి 18, ప్రభాతవార్త: మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్ 6వ వర్ధంతిని మంగళవారం కోహెడలో నిర్వహించారు. ఈసందర్భంగా మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ ఇంచార్జి గాజుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తావద్ద బొమ్మ వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎఎంసి వైస్ చైర్మన్ భీమిరెడ్డి తిరుపతిరెడ్డి, వరికోలు మాజీ ఎంపిటిసి బోయిని జయరాజ్, వింజపల్లి మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్, కాంగ్రెస్‌నాయకులు వేల్పుల వెంకటస్వామి, చింతకింది శంకర్, ఎఎంసి డైరెక్టర్ గదాసు రాజు, గూడ స్వామి, బత్తిని వెంకన్న, గొట్లమిట్ట మాజీ సర్పంచ్ బోలు మల్ల చంద్రయ్య, కందుకూరి రాములు, బండారి శ్రీశైలం, వట్టిపల్లి పద్మారెడ్డి, మల్లేశ:, సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు,నంగునూరి శీను, బైరి సుధాకర్, రామారి లింగయ్య, తూటి చంద్రారెడ్డి, జేరిపోతుల ఎల్లయ్య పాల్గొన్నారు.

వర్గల్ ఎంపిడిఓగా మచ్చేందర్

వర్గల్, మార్చి 18 (ప్రభాతవార్త): వర్గల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎం.మచ్చేందర్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండలం నుండి బదిలీపై వర్గల్‌కు రావడం జరిగింది. ఆయన మంగళవారం బాధ్యతలు చేపట్టగా కార్యాలయ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు.

బిసి, ఎస్సీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం

మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి

గజ్వేల్, మార్చి 18 (ప్రభాతవార్త): అసెంబ్లీలో బిసి, ఎస్సీ బిల్లు ఆమోదింపజేయడం చారిత్రాత్మక నిర్ణయంకాగా, రాజీవ్ యువ వికాస పథకం ప్రారంభించడం శుభపరిణామమని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆదేశాలమేరకు గజ్వేల్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా రేవంత్‌రెడ్డి పాలన పేదల పక్షాన ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంటూ పేదల జీవితాలలో వెలుగులు నింపుతున్నట్లు తెలిపారు. బిసి బిల్లు ఆమోదంతో విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో ప్రాధాన్యత దక్కనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతుందన్నారు. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు తీర్మానించగా, చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు పేరును ప్రతిపాదించడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్రంలోని యువతను తీర్చిదిద్దే క్రమంలో రాజీవ్ యువ వికాస పథకం ద్వారా వివిధ రకాల ప్రోత్సాహకాలతో ఆర్థికంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.గతంలో కెసిఆర్ ప్రభుత్వంలో లక్షల జీవోలు తీసుకువచ్చి మాయం చేశారన్నారు. తన వ్యక్తిగత ప్రయోజనాల కోసమే జీవోలను సృష్టించి రాష్ట్రాన్ని లూటీ చేశారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, ఏఎంసి డైరెక్టర్లు యాదగిరి, డాక్టర్ వాహిద్, నర్సింహారెడ్డి, జంగం రమేష్‌గౌడ్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, సమీర్, గుండు లక్ష్మణ్, ఎండి.షరీఫ్, సత్యం,శివులు, నక్క రేగొండ, గాడిపల్లి శ్రీనివాస్, మైనార్టీ నాయకుడు అజ్గర్, అరుణ్‌కుమార్, శ్రావణ్‌కుమార్, బెజుగామ శివారెడ్డి, రాంచంద్రాచారి, సుభాష్‌చంద్రబోస్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు నేత నాగరాజు, జూపల్లి లక్ష్మణ్, అంజద్, గుంటుకు శ్రీనివాస్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి

మీవరకు వస్తేగాని నొప్పి తెలియలేదా...!?

ముఖ్యమంత్రి తీరుపై మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఆగ్రహం

హుస్నాబాద్ రూరల్, మార్చి 18, ప్రభాతవార్త : మీ కుటుంబ దాకా వస్తే గాని ఆ నొప్పి మీకు తెలియలేదా అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరుపై మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారంఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతోపాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భాషతీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ప్రజాక్షేత్రంలో ఉన్నవారిపై రాజకీయ విమర్శలు సబబేకానీ, అవసరమైనప్పుడు విధానాలను ఎండగట్టడం..వ్యక్తిగత దూషణలతోపాటు ముఖ్యంగా కుటుంబ సభ్యులను ఈ రొంపిలోకి లాగి ఇష్టానుసారంగా నీచప్రచారానికి దిగజారడం సిగ్గుచేటన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి ఇష్టం వచ్చినట్లు భూతు మాటలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు.సమాజంలో సామాజిక మాధ్యమాల పైత్యాన్ని పెంచింది రేవంత్‌రెడ్డి టీం కాదా అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేసిఆర్, బిఆర్ఎస్ నాయకులపై ఎన్నో ఆరోపణలుచేశారని ఇప్పుడు తనదాక వస్తేకానీ ఆ నొప్పి ఎలా ఉంటుందో తెలియలేదా అని ప్రశ్నించారు.వాస్తవానికి ప్రజాక్షేత్రంలో ఉన్న వారిని కుటుంబ సభ్యులను దూశిండమనేది ఖండించాల్సిన విషయమేనని కాకపోతే బాధ్యతగల ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఇష్టం వచ్చిన పదజాలంతోమాట్లాడడం సమాజంలో తీవ్ర ప్రభావాన్ని చూపుతుందనే అంశాన్ని ముఖ్యమంత్రి మరిచిపోవదదని గుర్తు చేశారు.

ఎఎంసి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం

గజ్వేల్ టౌన్, మార్చి 18 (ప్రభాతవార్త): గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్మారెడ్డిపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ బాబు సిబ్బందితో కలిసి 105 గేదెలు, 20 ఆవులకు గర్భకోశ నివారణ వ్యాధి, సాధారణ జబ్బులకు చికిత్స చేయడం జరిగింది. అలాగే పాడి రైతులకు ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి జాన్‌వెస్లీ, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, డైరెక్టర్లు నర్సింహారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, నర్సాగౌడ్, యాదయ్య, నాయకులు సుఖేందర్‌రెడ్డి, నక్క రాములుగౌడ్, రమేష్‌గౌడ్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, గుంటుకు శ్రీను, డప్పు గణేష్, బాలు,జగన్ పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

మర్కుక్, మార్చి 18 (ప్రభాతవార్త): మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన బక్కల బాలమణి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.20వేల చెక్కును మంగళవారం ఎంపిటిసిల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణయాదవ్,మాజీ సర్పంచ్ గాయత్రి బాల్‌నర్సయ్యలు లబ్ధిదారురాలు కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తి బాబు, మంతూరి సత్తయ్య, పత్తి రమేష్, వనం సంతోష్, ఎండి.లతీఫ్, మహేష్, పడిగె వెంకటేష్, మదారి రాజు, కటికె నారాయణ, బచ్చని అశోక్, లింగ యాదగిరి ఉన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మర్కుక్, మార్చి 18 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన కుమ్మరి లచ్చయ్య అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపిపి పాండుగౌడ్ మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు బిఆర్

మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభులింగంగౌడ్

24న జిల్లా రైతు సంఘం మహాసభలు

సదాశివపేట, మార్చి 18, ప్రభాతవార్త: ఈనెల 24న సదాశివపేట పట్టణంలో తెలంగాణ రైతు సంఘం సంగారెడ్డి జిల్లా మహా సభలను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభులింగంగౌడ్ అన్నారు. పట్టణంలో ఆయన మాట్లాడుతూ మహాసభలకు జిల్లా నుంచి రైతులు, విద్యావేత్తలు, యువకులు, మహిళా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సూంచారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె విష్ణువర్ధన్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు యండి షఫీ ఆహ్మద్, యం తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేయాలి : బిఆర్ఎస్‌వి

పోలీసుల అదుపులో కంది బిఆర్ఎస్వీ నాయకులు

కంది, మార్చి 18, ప్రభాతవార్త: ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రతి హామీని అమలు చేయాలని బిఆర్ఎస్వీ నాయకులు సురేష్ నాయక్, పట్టణ ఉపాధ్యక్షుడు చిన్న సంగారెడ్డి డిమాండ్ చేశారు. బిఆర్ఎస్వీ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న బిఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి సంగారెడ్డి రూరల్ పోలీసు ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వీ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయమురూలన్నారు. చేసిన హామీలు అమలయ్యే వరకు బిఆర్ఎస్వీ నాయకులు ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్

పోలీసుల అదుపులో మాజీ సర్పంచ్ మారుతి

న్యాల్‌కల్, మార్చి 18, ప్రభాతవార్త: అసెంబ్లీ ముట్టడికి మంగళవారం వెళుతున్న మండలంలోని మల్గి గ్రామ మాజీ సర్పంచ్ జట్గొండ మారుతిని హద్నూర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మారుతి మాట్లాడుతూ అక్రమ అరెస్టు, నిర్బంధాలతో ప్రజా ఉద్యమాలు ఆపలేరన్నారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల నిధులు చెల్లించకపోవడం ఏమిటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అభివృద్ధి పనుల బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పథకాలలో దివ్యాంగులకు ప్రాధాన్యతనివ్వాలి

ఎంపిడివో అంజయ్యకు వినతిపత్రం అందజేస్తున్న ఎన్‌పిడివో నేతలు

వట్‌పల్లి, మార్చి 18, ప్రభాతవార్త: రాజీవ్ యువ వికాస్‌లో మెదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్‌పిడిఓ సంగారెడ్డి జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు సుభాష్ అన్నారు. మంగళవారం వట్‌పల్లి మండల ఎంపిడిఓ అంజయ్యకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్‌లో మెదటి ప్రాధ్యాన్యత ఇవ్వాలని ఉపాది హమీపనిలో 150 రోజులు పని దినాలు కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న పింఛను వెంటనే మంజురు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, స్థలాలు దివ్యాంగులకు ప్రతి ఒక్కరికి యుడిఐడి కార్డు, అంత్యోదయ కార్డు అందజేయాలని అన్నారు. ప్రతి నెల 1వ తేదీన పింఛన్‌లను అందచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిఆర్‌డి సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బస్వ రాజు, నర్సింలు, అఖిల్, హసర్, ఆబేద్, వీరమణి, రియాజ్ పాల్గొన్నారు.

తక్కెడపల్లిలో సిసి రోడ్డు పనులకు భూమి పూజ

తక్కెడపల్లిలో సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సుధాకర్‌రెడ్డి

మునిపల్లి, మార్చి 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని తక్కెడపల్లిలో సిసి రోడ్డు నిర్మాణానికి మార్కట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్‌రెడ్డి మంగలారం భూమిపూజ నిర్వహించి రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ మండలో సిసి రోడ్ల నిర్మాణానికి మంత్రి సి.దామోదర్ నిధులను మంజూరు చేయిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. తక్కెడపల్లిలో సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరై నట్లు సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకరయ్య, సంగమేశ్వర్, గురువీర్, వీరన్న, నాయికోటి సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు

-రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు

మనోహరాబాద్, మార్చి 18 ప్రభాతవార్త:

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పేదలకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి ప్రొఫెసర్ ఎ. శ్రీరాములు అన్నారు. మనోహరాబాద్ మండలం కాళ్లకల్‌లో మంగళవారం వీఎస్‌టీ ఇండస్ట్రీస్, మల్లారెడ్డి హాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్య శిబిరానికి వచ్చిన వారి వ్యాధులను గుర్తించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర సభ్యులు శ్రీనివాస్ రావు, మనోహరాబాద్ ఎంపీడీవో కృష్ణమూర్తి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పురం రవి, కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, వైస్ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కోశాధికారి డిజీ. శ్రీనివాస్ శర్మ, దామోదర్ రావు, యాదగిరి, సత్యనారాయణ, శ్రీనివాస్, సతీష్ రావు, మల్లారెడ్డి హాస్పిటల్ వైద్య సిబ్బంది, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాల్ నర్సయ్య, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ ప్రియాంక, సమంత, ఆశా వర్కర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీల్లో పడకేసిన ప్రగతి

-పట్టించుకోని ప్రత్యేక అధికారులు.. ఎన్నికల కోసం ఎదురుచూస్తున్న ప్రజలు

సిర్గాపూర్, మార్చి 18, ప్రభాతవార్త: గ్రామాల్లో పంచాయతీ పాలన ముగిసి ఏడాదిగడుస్తున్నా ఎన్నికలు నిర్వహించకపోవడంతో పంచాయతీల్లో ప్రగతి పడకేసిందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మండల కేంద్రంతోపాటు ఆయాగ్రామాల్లో అభివృద్ధి మాట అటుంచితే పరిశుభ్రత పాటించే వారు కరువవడంతో వీధులు అపరిశుభ్రంగా మారిపోయాయి. మురుగుకాల్వల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. వాటర్ ట్యాంకుల వద్ద పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో అటుగా వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు. పట్టుకుంటే పాముకు కోపం విడవమంటే కప్పకు కోపం అన్నట్లు పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి దాపురించింది. గ్రామాల్లో అత్యవసరమైన పనులు చేపట్టేందుకు నిధులు లేక అలాగే ఉంచితే గ్రామస్థులతో, పనులు చేపడితే తమ జేబులు ఖాళీ అవుతుండటంతో పంచాయతీ కార్యదర్శుల పని అడకత్తెరలో పోకపచ్చలా మారిందని చెప్పవచ్చు. పంచాయతీలకు నిధులు రాక పంచాయితీ కార్యదర్శులు అంతా తామై గ్రామాల్లో

వాటర్ టాంక్ వద్ద పేరుకుపోయిన పిచ్చిమొక్కలు

సొంత నిధులను వెచ్చించి అత్యవసరమైన పనులను నిర్వహిస్తున్నారు. తమకు వచ్చే కొద్దిపాటి వేతానాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించాల్సి వస్తుండటంతో పంచాయతీ కార్యదర్శులు సతమతమవుతున్నారు. పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సకాలంలో వేతనాలు అందక అవస్థలు పడాల్సి వస్తోంది.కార్మికులు నిత్యం గ్రామాల్లో సేవలందించకపోతే ప్రజలు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంటుంది. ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించి పంచాయతీ అభ్యున్నతికి నిధులు విడుదల అయ్యేలా చూడాలని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

లంకతండాలో మురుగుకాల్వల్లో పేరుకుపోయిన చెత్త

యువకులకు క్రికెట్ కిట్లు బహూకరణ

చౌటకూరు, మార్చి 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని చిక్రియాల్‌లో యువకులు మాజీ ఎంపిపి ఉపాధ్యక్షులు గాజుల వీరేందర్ మంగళవారం క్రికెట్ కిట్‌లను పంపిణి చేశారు. గ్రామానికి చెందిన 15 మంది యువకులు ఇతర గ్రామాల క్రీడాకారులతో క్రికెట్ ఆటలను ఆడుకునేందుకు అవసరమైన క్రికెట్ కిట్టు, టీ షర్టులు, ప్యాడ్‌లు, క్యాప్‌లు అందచేశారు. కార్యక్రమంలో వీరేందర్, బిఆర్ఎస్ నాయకులు ఎస్ విజయేందర్‌రెడ్డి, తుంగె రాజమల్లేశం, కోర్పోల్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే-765డి పై రబ్బర్ బొల్లార్డ్‌ల ఏర్పాటు

కొల్చారం, మార్చి 18 ప్రభాతవవార్త: జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్‌రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు నేషనల్ హైవే-765డీ పైన బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించిన ప్రదేశాలలో రేడియంతో కూడిన రబ్బర్ బొల్లార్డ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుంది. మంగళవారం కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ మండల కేంద్రమైన కొల్చారం గ్రామ శివారులోని మెదక్-హైదరాబాద్ ప్రధాన రహదారి పై లోతు వాగు సమీపంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగిన ప్రదేశాలలో ఈ బోల్లార్డ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, రోడ్డు ప్రమాదల నివారణ చర్యలో భాగంగా ఈ బొల్లార్డ్‌లను ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ రబ్బర్ బొల్లార్డ్‌లను నర్సాపూర్ నుండి మెదక్ వరకు బ్లాక్ స్పాట్స్ ఉన్న ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి

ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

నారాయణఖేడ్, మార్చి 18 ప్రభాతవార్త: నారాయణఖేడ్ నుండి సిర్గాపూర్ మీదుగా మాసంపల్లి వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని నారాయణఖేడ్ ఆర్డీవో అశోక చక్రవర్తికి భారాస నాయకులు మంగళవారం వినతి పత్రం సమర్పించారు. నారాయణ ఖేడ్ నుండి సిర్గాపూర్, కంగ్టి, కల్హేర్ గ్రామాలతో పాటు కామారెడ్డి జిల్లాకు చెందిన వారు సైతం రాకపోకలు సాగిస్తారని, వారికి ఇబ్బంది కలగకుండా త్వరితగతిన రహదారి విస్తరణ పనులు పూర్తి చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని భారాస నాయకులు ఆర్డీవోతో విన్నవించుకున్నారు. రెండు సంవత్సరాల క్రితం మధ్య మధ్యలో నెలలు తరబడి పనులు చేపట్టకపోవడంతో నానా అవస్థలు పడుతున్నారని వారన్నారు. పనులు మధ్యలో ఆపివేయడంతో ప్రయాణికులు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని, ఇప్పటికైనా తమరు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్ నాయక్, గంగాపూర్ పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, మల్గొండ, మచ్చేందర్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

వరి పంటకు నీరు సమృద్ధిగా ఉండేలా చూసుకోవాలి : ఎవో

వెల్దుర్తి, మార్చి 18 ప్రభాతవార్త: యాసంగి సీజన్‌లో ఎండ తీవ్రత వల్ల వరి పైరు ఎండి పోతుందని, వ్యవసాయ బోర్లు సక్రమంగా నడవకపోవడంతో వరికి చీడపీడలు, తెగుళ్లు ఆశించే ఆస్కారం ఉందని మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ అన్నారు. వరి పైరు కాపాడుకోవాలంటే వరికి నీరు సమృద్ధిగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. మంగళవారం వెల్దుర్తి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ వరి పంటలను సందర్శించడం జరిగింది. ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున వరి ఎండిపోకుండా పలు సూచనలు చేశారు. నీటి ఎద్దడి ఉన్న పొలాలలో ప్రత్యామ్నాయ తడులు ఇచ్చుకుంటూ వరిని కాపాడుకోవాలని సూచించారు. అందులో భాగంగా వరికి అవసరం మేరకు మాత్రమే నీరు ఇవ్వాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మాజీద్ అలీ, రేవతి, వందన, ఉత్తమ్, రైతులు పాల్గొనడం జరిగింది.

పాఠశాలలను సందర్శించిన ఎంఇవో

వెల్దుర్తి, మార్చి 18 ప్రభాతవార్త: ట్విన్నింగ్ పాఠశాలల సందర్శనలో భాగంగా మంగళవారం కుకునూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యశ్వంతరావు పేట ప్రాథమికోన్నత పాఠశాల, అందుగులపల్లి తాండ ప్రాథమిక పాఠశాల, వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మండల విద్యాధికారి ఎ.యాదగిరి సందర్శించారు. దీనిలో 6 నుండి 9వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. దీని ముఖ్య ఉద్దేశం తరగతిగది లోపల, వెలుపల అభ్యాసనాన్ని ప్రోత్సహించడానికి, విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉమ్మడి అభ్యాసనాన్ని ప్రోత్సహించడమే దీని లక్ష్యమన్నారు. రెండు పాఠశాలలు కలిసి ఎక్కువ అవగాహన కోసం కలిసి పని చేయడానికి పాఠశాలల మధ్య భాగస్వామ్యం అంటారని, ట్విన్నింగ్ పాఠశాల ద్వారా ఒక పాఠశాల నుండి ఇంకో పాఠశాలకు జ్ఞానాన్ని అందించడం, సమవయస్కుల ద్వారా విజ్ఞానాన్ని నేర్చుకోవడం జరుగుతుందన్నారు. దీనిలో మండల విద్యాధికారి ఎ. యాదగిరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కుకునూర్ ప్రధాన ఉపాధ్యాయులు ఎన్ సీతారాం, వెల్దుర్తి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, ఛార్లెస్, అర్చన, అమూల్య, జయసుధ, పద్మజ, నవనీత, శైలజ, రాధిక, రాము, వెంకట్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం దృశ్యం

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ..

నారాయణఖేడ్, మార్చి 18 ప్రభాతవార్త : నారాయణఖేడ్ మండలం అనంతసాగర్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఐదవ తరగతి విద్యార్థులకు నాలుగవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం, స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారిగా మాహిన్, మండల విద్యాధికారిగా గోరిబి, జిల్లా కలెక్టర్‌గా నిహారిక, ప్రధానోపాధ్యాయురాలుగా అక్షిత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలుగా పావని, ఉపాధ్యాయ లుగా హర్షిని, మల్లేశ్వరి, స్వాతి, లోకేష్‌లు వ్యవహరించారు. వివిధ పాత్రలలో మంచి ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎక్కం పాండురంగారెడ్డి, కాశీనాథ్ యాదవ్, దుర్గం పండరి, గంగా మోహన్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి : రాజేంద్రప్రసాద్

నారాయణఖేడ్, మార్చి 18 ప్రభాతవార్త: ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని వంగ రాజేంద్రప్రసాద్ అన్నారు. నారాయణఖేడ్ పట్టణంలోని మంగల్‌పేట బంజారా భవన్‌లో మహిళలకు ఉచిత శిక్షణ కల్పించనున్నట్లు స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ డైరెక్టర్ వంగ రాజేంద్రప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 18 నుంచి 45 ఏళ్లు మహిళలకు సోమవారం నుంచి నెల రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు నారాయణఖేడ్ పట్టణంలోని బంజారా భవన్‌లో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం, 9490103390, 9490129839 లలో సంప్రదించాలని సూచించారు. శిక్షణ అనంతరం మహిళలకు సర్టిఫికెట్లను అందజేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి మహిళ స్వయం శక్తితో ఎదగాలని తెలిపారు. ప్రతి మహిళ ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాష్ నుండి నేనావత్ రాజు, సీపీఆర్ శంకర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

'ఖేడ్' అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలి

-సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్

నారాయణఖేడ్, మార్చి 18 ప్రభాతవార్త: రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వెనుకబడిన నారాయణఖేడ్ ప్రాంత సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వాలని, నారాయణఖేడ్ ప్రాంత రైతాంగానికి వ్యవసాయానికి సాగునీరు అందించే బసవేశ్వర ప్రాజెక్టు బడ్జెట్‌లో నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ అన్నారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో ఒకటిగా నారాయణఖేడ్ ప్రాంతం ఉందని, ఈ ప్రాంతం సమగ్ర అభివృద్ధి జరగాలంటే విద్య, ఉపాధి, వైద్యం అభివృద్ధి జరగాలని, అందుకోసం ప్రత్యేకంగా నిధులు అవసరం ఉన్నాయన్నారు. రైతన్నకు సాగునీరుతో పాటు పరిశ్రమలు ఏర్పాటు చేసి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పీపీఎం ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు.

మడూర్‌లో పురాతన శిల్పాలు

చిన్నశంకరంపేట, మార్చి 18,ప్రభాతవార్త: మడూర్‌లో పూరాతన శిల్పాల విగ్రహాలు ఉన్నాయని కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యుడు హరగోపాల్ ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు సంతోష్‌లు తెలిపారు. గ్రామంలోని శివాలయం వద్ద రాష్ట్ర కూట, కళ్యాణీచాళుక్య, శైలుల శిల్పాల విగ్రహాలు, కాకతీయ చాళుక్య శైలిలో ఆభరణాలతో చెక్కిన యోగశయనమూర్తి విగ్రహం, శేషతల్పంతో విష్ణుమూర్తి, లక్ష్మీదేవి శిల్పం, ద్వారపాలకులు, సరస్వతిదేవి విగ్రహాలు ఉన్నాయి. విగ్రహాలకు సమీపంలో పూరాతన గుడికి చెందిన రాతి స్తంబాలు పడి ఉన్నాయని అన్నారు. శివాలయంలో ఉన్న శాసనం కాకతీయుల కాలంలో కాకతీయుల్లో చివరి వాడైన రెండవ ప్రతాప రుద్రుడి కాలంలో క్రీ.శ,1279 శాసనం ద్వారా తెలుస్తుందన్నారు. ఈ శాసనం సగ భాగం మాత్రమే ఇక్కడ ఉందని, మిగితా సగభాగం శాసనం పక్కనే ఉన్న గజగట్లపల్లి ఆంజనేయ స్వామి దేవాలయంవద్ద ఉండేదని ఆర్కియాలజి పుస్తకాల ద్వారా తెలిసిందన్నారు. పూరాతన శిల్పాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

పటాన్‌చెరు, మార్చి 18,ప్రభాతవార్త: శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే,ఒరియేంటేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీశ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో కరెస్పాండంట్ కొత్వాల్ హరికృష్ణారెడ్డి, కొత్వాల్ స్పందనరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా విద్యార్థులు నృత్యలు, ఆటపాటలతో అందరిని అలరించారు. విద్యార్థులకు ఈ సందర్భంగా కొత్వాల్ హరికృష్ణారెడ్డి గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ అందచేశారు. విద్యార్థుల తల్లితండ్రులకు పోటీలు పెట్టి గెలిచినావాళ్లకు బహుమతులు అందచేశారు. పై తరగతులకి ప్రమోటైన అందరికి వారి తల్లిదండ్రుల సమక్షంలో గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్స్ అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

సింగూరు కాలువలకు సిసి లైనింగ్‌తో క్రాప్ హాలిడే

చౌటకూరు, మార్చి 18, ప్రభాతవార్త:

పదేళ్ల బిఆర్ఎస్ హయంలో మండలంలో తట్టెడు మట్టిపోయని నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏం ముఖం పెట్టుకుని విమర్శిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్,నాయకులు కలాలి ఈశ్వర్‌గౌడ్ ప్రశ్నించారు. మంగళవారం శివంపేటలో వారు మాట్లాడుతూ సింగూరు ఎడమ కాలువకు సిమెంట్ లైనింగ్ పనులు కొనసాగుతుండటంతోనే క్రాప్ హాలిడే ప్రకటించారన్నారు. గిరిజన తండాల్లో పంటలు ఎండిపోతున్నాయంటూ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, బిఆర్ఎస్ నాయకులు పత్రికలకు ఎక్కడాన్ని తప్పుపట్టారు. మంత్రి దామోదర్ కాలువలకు సిమెంట్ లైనింగ్ పనులు చేపట్టేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటుంటే మాజీ ఎమ్మెల్యే అవేవి గుర్తించకుండా విమర్శలు చేయడం తగదని హెచ్చరించారు. క్రాప్‌హాలిడే ప్రకటిస్తూ అధికారులు,

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నత్తి దశరథ్

కాంగ్రెస్ నాయకులు ముందస్తుగా పుల్‌కల్, చౌటకూరు మండలాల్లో ప్రకటించాలని గుర్తు చేశారు. ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువతో పాటు డి1 డి2, డిసి బ్యాటరీ కాలువల వెంట జంగల్ క్లియరెన్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌కల్లా సిమెంట్ లైనింగ్ పనులు పూర్తి చేసి సింగూరు జాలాలను సేద్యానికి సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

బిఆర్ఎస్ హయాం లో చంటి క్రాంతికిరణ్ పాలనలో ధ్వంసమే రోడ్లపై కనీసం మట్టి పోసిన పాపాన పోలేదని, ప్రజలు ధ్వంసమైన రోడ్డుపైనే తిరిగాడారని గుర్తు చేశారు.

శివంపేట జడ్పీహెచ్ఎస్‌లో స్వయంపాలన జరుపుకుంటున్న విద్యార్థులు

శివంపేట జడ్పీహెచ్ఎస్‌లో స్వయం పాలన

చౌటకూరు, మార్చి 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని శివంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా సౌమ్య, కలెక్టర్‌గా పవిత్ర, డిఈఓగా మధుకర్, ఎంఈఓగా కిరణ్, ఉపాధ్యాయులుగా విద్యార్థులు బాధ్యతలు నిర్వహించి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఉపాధ్యాయులుగా ప్రతిచ చాటిన విద్యార్థులకు పాఠవాల ప్రధానోపాధ్యాయులు వేదశ్రీ, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

నంది కంది పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం

సదాశివపేట, మార్చి 18, ప్రభాతవార్త: మండల పరిధిలోని నంది కంది లోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మంగళవారం వార్షికోత్సవ కార్యక్రమాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులు బి వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమానికి అకాడమీ నోడల్ అధికారి సుధాకర్, ఎల్ఎంఎల్ ప్రధానోపాధ్యాయులు బసవయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మార్చిలో జరిగే 10వ తరగతి వార్షిక పరీక్షలను క్రమశిక్షణతో విద్యను అందుకుని పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని సూచించారు. పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు జ్యోతి, ఉపాధ్యాయులు ప్రభావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్యసాధనతో విద్యను ఆర్జించాలి : ఎంఇవో

సదాశివపేట, మార్చి 18, ప్రభాతవార్త: విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్య సాధనలో విద్యను ఆర్జిస్తే ఉన్నత స్థాయి మార్కులు సాధించడం తథ్యమని మండలంలోని తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి సూచించారు. మంగళవారం పాఠశాలలో విద్యను అందుకుంటున్న 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి మాట్లాడుతూ మార్చి 21వ తేదీ నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయని, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివలింగం, శంకర్‌రావు, రాములు దేవిదాస్, సంతోష్‌కుమార్, మురళీకృష్ణ, శ్రీదేవి, కల్పన, సిఆర్‌పి నాగరత్నం పాల్గొన్నారు.

చదువుతోనే సంస్కారం : హెచ్ఎం రవీంద్రనాథ్

**సదా